COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 24.08.2015
విజయవాడ

## ఎ.ఎన్.యు.లో విద్యార్థి సంఘాల నిషేధానికి ఖండన

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో విద్యార్థి సంఘాలను నిషేదించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆదేశాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

విద్యార్థిని రిషితేశ్వరి మృతి కేసు సాకుగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో విద్యార్థి సంఘాల కార్యకలాపాలను నిషేధించాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలమేరకు (నిన్న) 23.08.2015న రిజిస్ట్రారు ఉత్తర్వులు జారీ చేశారు. కరపత్రాలు, పోస్టర్లు, మీటింగ్‌లు నిర్వహించడం గర్హనీయం. అప్రజాస్వామికం. రిషితేశ్వరి మృతి కేసులో నిందితుడిగా ఉన్న ప్రిన్సిపల్ బాబూరావును ఇప్పటి వరకు అరెస్టు చేయని ప్రభుత్వం విద్యార్థి సంఘాలపై వేటు వేయడం దారుణం. వివిధ తరగతుల ప్రజలు వారి సమస్యలపై చేస్తున్న ఆందోళనలను సహించలేని ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడుతున్నది. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి బదులుగా నిర్బంధాలకు పూనుకోవడం తగదు. ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ప్రభుత్వ నిరంకుశ పోకడలను ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

## గిరిజన ప్రజా ప్రతినిధులు గవర్నర్‌ను కలవనివ్వకుండా అరెస్టు చేయడంపై ఖండన

పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల ప్రజల సమస్యలు వివరించడానికి వెళ్తున్న ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులు, సిపిఐ(యం), గిరిజన సంఘ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

భారత రాజ్యాంగం ప్రకారం ఏజెన్సీ ప్రాంత పాలనకు బాధ్యత వహించే గవర్నర్‌ను కలిసి ముంపు మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం ఇవ్వాలని అక్కడి ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘం నేతలు నేడు (హైదరాబాద్) ఖైరతాబాద్ చేరుకున్నారు. అక్కడి నుండి వారిని కదలనివ్వకుండా పోలీసులు అరెస్టులు చేశారు. భద్రాచలం శాసన సభ్యులు సున్నం రాజయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబూరావు, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. కృష్ణమూర్తి, జడ్.పి.టి.సి. సభ్యులు కొమరం పెంటయ్య, మాజీ జడ్.పి.టి.సి. సభ్యులు కుంజా సీతారామయ్య, గిరిజన సంఘ నాయకులు, వివిధ మండల సిపిఐ(యం) కార్యదర్శులను పోలీసులు అరెస్టు చేశారు.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి